క్లుప్తంగా

ప్రజలకు ప్రభుత్వ విప్ పీఆర్కే ఉగాది శుభాకాంక్షలు



పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

మాచర్ల: తెలుగు సంవత్సరాది ఉగాదిని ప్రతి ఒక్కరూ ఆనందంగా చేసుకోవాలని వైఎస్సార్ సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి(పీఆర్కే) మంగళవారం కోరారు. శోభకృత్ నామ సంవత్సరాన్ని ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రజలందరికీ కొత్త సంవత్సరంలో మరింత మేలు చేసేందుకు సీఎం జగన్ కృషి చేయనున్నట్లు పేర్కొన్నారు. పల్నాడు ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్యే కాసు ఉగాది శుభాకాంక్షలు



ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల: గురజాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో జీవితం గడపాలని ఆకాంక్షించారు.

పుస్తకాల వితరణ

మాచర్ల: పట్టణంలోని ఎస్‌కేబీఆర్ డిగ్రీ కళాశాలకు ఎన్ఆర్ఐ పందిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వాసవి అసోసియేషన్ పోటీ పరీక్షల పుస్తకాలను అందజేసింది. మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో వాసవి అసోసియేషన్ ఎన్ఆర్ఐ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ వేముల నాగయ్య, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, రామకోటయ్య, కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీప్రియ పాల్గొన్నారు.

డౌన్ సిండ్రోమ్ దినోత్సవం



కారెంపూడి: స్థానిక భవిత సెంటర్‌లో ప్రపంచ డౌన్ సిండ్రోమ్ దినం మంగళవారం నిర్వహించారు. డౌన్ సిండ్రోమ్ వైకల్యంతో బాధపడుతున్న చిన్నారులకు భవిత సెంటర్ ద్వారా అందుతున్న సేవలు అద్భుతమని, వారి పట్ల సమాజం మరింత బాధ్యత తీసుకోవాల్సి అవసరం ఉందని ఎంఈఓ వి.నాగయ్య, ఎన్ఆర్ఐ (యూఎస్ఏ) పందిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కార్యక్రమంలో భవిత సెంటర్ ఉపాధ్యాయులు మాధవి, మల్లికార్జున పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడంతో పాటు వికాసానికి తోడ్పడే వివిధ పరికరాలను దాతలు అందించారు.

టీడీపీది దుష్ప్రచారం

కారెంపూడి: కారెంపూడిలో 19వ తేదీన వీచిన ఈదురు గాలులకు చెట్టు కొమ్మ విద్యుత్ లైన్‌పై పడడంతో కరెంట్ సరఫరాకు అంతరాయం కలిగిందని, కావాలనే విద్యుత్ సరఫరా ఆపేశామని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని ఏఈ కోటేశ్వరరావు మంగళవారం వివరించారు. రాత్రి 7.15 గంటల ప్రాంతంలో చెట్టు కొమ్మ దాచేపల్లి రోడ్డులో విద్యుత్ లైన్‌పై పడడంతో లైన్ ట్రిప్ అయ్యిందని, సంబంధిత లైన్‌మెన్ ఎల్‌సీ తీసుకుని వినియోగదారుల సహకారంతో జేసీబీతో చెట్టును తొలగించి రాత్రి 8.20 గంటల ప్రాంతంలో కరెంటు సరఫరా పునరుద్ధరించారని వివరించారు. ఇదిలా ఉంటే టీడీపీ మాచర్ల ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డి పర్యటన జరుగుతున్నప్పుడు కరెంటు కావాలనే తీసేశారని, ఆ పార్టీ నాయకులు చేస్తున్న దుష్ప్రచారం నిజం కాదని పేర్కొన్నారు.

క్విజ్ పోటీల్లో ఏపీఆర్‌డీసీ విద్యార్థుల ప్రతిభ

విజయపురిసౌత్: ఏపీ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో విజయవాడలోని కేబీఎన్ కళాశాలలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజయపురిసౌత్‌లోని ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. ఈ పోటీల్లో బీకామ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎం.శ్రీధర్, ఎంఎస్సీఎస్ ప్రథమ సంవత్సరం విద్యార్థి కె.కార్తిక్ ప్రతిభ కనబరచడంతో నాగార్జునసాగర్ ఏపీ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల 5వ స్థానంలో నిలిచింది. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి అభినందించారు.

విద్యార్థులకు జావసత్వాలు

- రాగి జావ పంపిణీ
- మాచర్ల, గురజాల నియోజకవర్గాల్లో అట్టహాసంగా కార్యక్రమం
- ఆనందం వ్యక్తం చేసిన విద్యార్థులు, తల్లిదండ్రులు



దుర్గి మండలం ముటుకూరు జెడ్పీహెచ్ఎస్‌లో రాగి జావతో విద్యార్థులు



మాచవరం మండలం రేగులగడ్డలో..



గురజాలలో..



కారంపూడి జెడ్పీ స్కూల్లో..



వెల్దుర్తి మండలం గుండ్లపాడులో..



విజయపురిసౌత్‌లో..



దాచేపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో..



పిడుగురాళ్లలో..

మాచర్ల/గురజాల/కారెంపూడి/వెల్దుర్తి/దుర్గి/విజయపురిసౌత్/దాచేపల్లి/పిడుగురాళ్ల/ మాచవరం: జగనన్న గోరుముద్ద కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రాగి జావ పంపిణీ కార్యక్రమం అద్భుతమని మాచర్ల మున్సిపల్ చైర్మన్ బోయ రఘురామిరెడ్డి, ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు కొనియాడారు. మంగళవారం జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల హెచ్‌ఎం ఐవీ నాగమణి, జెడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కిరీటిరెడ్డితో కలిసి మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి రాగిజావ పంపిణీని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పోలూరి నరసింహారావు పాల్గొన్నారు.

- కారెంపూడి మండలంలోని 39 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మంగళవారం రాగిజావ అదించారు. బాలచంద్రానగర్ ప్రాథమిక పాఠశాలలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, పార్టీ నాయకులు వెన్నపూసల బుల్లెబ్బాయి, శ్యాంసస్ విద్యార్థులకు జావ పంపిణీ చేశారు. చినగార్లపాడులో సర్పంచ్ బద్దూరి శ్రీనివాసరెడ్డి, పెదకొదమగుండ్లలో సర్పంచ్ మేకపోతు శ్రీనివాసరెడ్డి పాఠశాలల విద్యార్థులకు జావ అందించారు. కారెంపూడి జెడ్పీ హైస్కూల్లో జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అక్బర్, జెడ్పీటీసీ షఫీ, సర్పంచ్ తేజానాయక్ తదితరులు రాగి జావ పంపిణీ చేశారు.
- వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామంలోని పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ఎంపీపీ చింతా శివరామయ్య రాగిజావ పంపిణీ చేశారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు అలుగుమల్లి సంజీవరెడ్డి శిరిగిరిపాడు జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు జావ అందించారు. ఎంపీడీఓ ప్రసాద్ ఆధ్వర్యంలో వెల్దుర్తి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు రాగిజావ అందించారు. కార్యక్రమాల్లో జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు బాలునాయక్, నాగరాజకుమారి, వైఎస్సార్‌సీపీ నాయకులు తోట ఆంజనేయులు, పులుసు నారాయణరెడ్డి, కేసిరెడ్డి నాగిరెడ్డి, చపారపు లచ్చిరెడ్డి, తోట శ్రీనివాసరావు పాల్గొన్నారు.
- విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, క్యాంప్-1,2, లంకమోడు పాఠశాలల్లో రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్లు ధర్మవరపు సుబ్రహ్మణ్యం, షేక్ జిలానీ, బీర్నీడి రమేష్, మల్లి శ్రీను పాల్గొన్నారు.
- దుర్గి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావ పంపిణీని మంగళవారం ప్రారంభించారు. దుర్గి జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వెలిదండి గోపాల్, ఎంఈఓ అల్లి సురేష్, ఎస్‌ఎంసీ చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ యువజన విభాగం కన్వీనర్ ఎకటీల బుచ్చిబాబు, కటకం చిన వెంకటయ్య, హెచ్‌ఎం పోలా మల్లికార్జునరావు పాల్గొన్నారు. ముటుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ యేచూరి సాయి శంకర్, సర్పంచ్ తోటకూర నాగేశ్వరరావు, ఎంపీటీసీ పసుపులేటి వెంకటరామయ్య, గుంది నాసరయ్య రాగి జావ పంపిణీ చేశారు. ముటుకూరు ఎంపీపీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ పులిమెల మాణిక్యం, కట్టెబోయిన రవి, మార్కెట్ యార్డు డైరెక్టర్ కొల్లి హనుమయ్య, పార్టీ నాయకులు రామిశెట్టి బాబురావు, పుట్ట శివప్రసాద్, పులిమెల వెంకయ్య, మాచర్ల పెద్ద అచ్చయ్య, నాగ శేషు, కుక్కమూడి యలమంద పాల్గొన్నారు.
- దాచేపల్లి నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సాంబయ్య స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో విద్యార్థులకు రాగిజావ అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్లు షేక్ సైసావలి, నాళం శ్రీనివాసరావు, ప్రధానోపాధ్యాయులు పి. శైలజ, రవికుమార్, నాయకులు మునగా శ్రీనివాసరావు, శ్రీరాములు పాల్గొన్నారు.
- మాచవరం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు రాగి జావ అందజేశారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.
- గురజాల గాంధీబొమ్మ సెంటర్లో గల ప్రభుత్వ పాఠశాలలో రాగిజావ పంపిణీని ఎంపీడీవో ఆర్.ఫణికుమార్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఇంచార్జి ఎంఈవో శనగవరపు వెంకట ప్రసాద్, పాఠశాల హెచ్‌ఎం నారాయణ నాయక్ పాల్గొన్నారు.
- పిడుగురాళ్లలోని మన్నెం పుల్లారెడ్డి హైస్కూల్లో విద్యార్థులకు జెడ్పీటీసీ జంగా వెంకట కోటయ్య, ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి రాగిజావ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాచేపల్లి కౌన్సిలర్ షరీఫ్, కౌన్సిలర్ మాదాల కిరణ్‌కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగాల ధనలక్ష్మి, సీఆర్‌పీలు నాగేశ్వరరావు, సాగర్ పాల్గొన్నారు.
- 7వ వార్డులోని ప్రాథమిక పాఠశాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి విద్యార్థులకు రాగి జావను అందజేశారు. 6వ వార్డు రసూల్ పేటలోని ఎంపీపీ స్కూల్‌లో కౌన్సిలర్ అజ్మీర శారదా బాయి విద్యార్థులకు జావ అందించారు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



శంకుస్థాపన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు

కారెంపూడి: స్థానిక ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులు శంకుస్థాపన చేశారు. రూ.5 లక్షల జిల్లా పరిషత్ నిధులతో కాలనీలోని చర్చి వెనుక వంద మీటర్ల పొడవున రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఆ ప్రాంత మండల పరిషత్ కో–ఆప్షన్ సభ్యుడు అంతరగడ్డ ఏసోబు, జెడ్పీటీసీ షేక్ షఫీ అభ్యర్థన మేరకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జెడ్పీ నిధులు మంజూరు చేయించారు. పల్నాడు జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, ఎంపీపీ మేకల శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ షేక్ షఫీ, సర్పంచ్ రమావతు తేజానాయక్, ఎంపీటీసీలు బొమ్మిన అల్లయ్య, అంతరగడ్డ ఏసోబు, గుండెబోయిన శివ, షేక్ ఆరీఫ్, వేముల లింగయ్య, వైఎస్సార్‌సీపీ నాయకులు చిలుకూరి చంద్రశేఖర రెడ్డి, పాతూరి రామిరెడ్డి, ఆళం విజయభాస్కరరెడ్డి, కాలె రాంబాబు, కృష్ణానాయక్ తదితరులు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.

కూలీల సంఖ్య పెరిగేలా చూడాలి



పనులను పరిశీలిస్తున్న ఏపీడీ సురేంద్ర

పిడుగురాళ్ల రూరల్: ఉపాధి హామీ పనులకు వచ్చే కూలీల సంఖ్య పెంచాలని, కూలీల నమోదు తప్పులు లేకుండా సక్రమంగా నిర్వహించాలని గురజాల, మాచర్ల క్లస్టర్ అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ సురేంద్ర చెప్పారు. మండలంలోని బ్రహ్మణపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి పనులు విస్తృతంగా చేపట్టాలన్నారు. రోజువారీ వేతనాలకు తగిన విధంగా పనులు చేయాలన్నారు. అనంతరం కూలీల మస్టర్లు పరిశీలించారు. సమస్యలను ఏమైనా అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ రమణ, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద సేవలు అభినందనీయం



మార్చురీ బాక్సును అందజేస్తున్న మెట్టు గోవిందరెడ్డి

మాచర్ల రూరల్: అనాథలకు, పేదలకు స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ మెట్టు గోవిందరెడ్డి అందిస్తున్న సేవలు అమూల్యమని వైఎస్సార్ సీపీ నాయకులు ఆరికట్ల చంద్రారెడ్డి కొనియాడారు. మంగళవారం కంభంపాడు గ్రామంలో రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో రూ.లక్ష విలువైన మార్చురీ బాక్సును అందజేశారు. కంభంపాడు గ్రామ ప్రజల సౌకర్యార్థం స్వామి వివేకానంద ఛారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, ప్లేట్లు, పేదలకు బట్టలు అందించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి బిట్టు వెంకటేశ్వర్లు, ఫ్రాంక్లిన్, ముత్యాల పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం



చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు

పిడుగురాళ్ల: పట్టణంలోని గంగమ్మ గుడి సమీపంలో మంగళవారం చలివేంద్రం ప్రారంభించారు. పట్టణానికి చెందిన మారం చెన్నకేశవరావు ఆధ్వర్యంలో వారి తల్లిదండ్రులు మారం సత్యనారాయణ, లక్ష్మీ తులశమ్మ జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిని మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తొలిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ చింతా వెంకట సుబ్బారావు, మున్సిపల్ కౌన్సిలర్లు మాదాల కిరణ్‌కుమార్, కత్తెరపు వాసుదేవరెడ్డి, షేక్ అబ్దుల్లా, అజ్మీర శారద, ఎంపీపీ అల్లు పిచ్చిరెడ్డి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు తాటికొండ చిన్న ఆంజనేయులురెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గొట్టిముకకల పవన్‌రెడ్డి, జూలకంటి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చింతా సుబ్బారెడ్డి ఉన్నారు.

రక్తహీనత లేకుండా చర్యలు

గురజాల : రక్తహీనత సమస్య లేకుండా చిన్నారులు ఆరోగ్యవంతంగా ఉండాలనే లక్ష్యంతో కొత్త కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ ఆర్.ఫణి కుమార్ నాయక్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో మంగళవారం ఆయన సమీక్ష నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు వెల్లడించారు. మాడుగుల వైద్యాధికారిణి రేష్మా పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు వైద్యసాయం

మాచర్ల రూరల్: గ్రామీణ ప్రాంతాలలో గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వైద్య సహాయం అందించటంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పీహెచ్‌సీ వైద్యులు వెస్లి కోరారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏఎన్‌ఎంలు, ఆశా వర్కర్ల సమావేశం నిర్వహించారు. వెస్లీ మాట్లాడుతూ గర్భిణులకు పోషకాహారంపై అవగాహన కల్పించాలని, వైద్యసాయం అందించాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కోటేశ్వరరావు, వైద్యులు ప్రదీప్, నజీర్, వాటర్ ఎయిడ్ జిల్లా సమన్వయకర్త చంద్రశేఖర్ పాల్గొన్నారు.

పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి కృషి

మాచర్ల: పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రిటైర్డ్ తహసీల్దార్ నందా నరసింహయ్య చెప్పారు. పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో మంగళవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెన్షనర్స్ సమస్యలు పరిష్కరించేందుకు అసోసియేషన్ కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో గాదె రామకృష్ణారావు, గాలిబ్ సాహెబ్, లక్ష్మినారాయణ, జక్కిరెడ్డి మర్రెడ్డి, నాగేశ్వరరావు, ఫ్రాంక్లిన్, రామనాథశర్మ తదితరులు పాల్గొన్నారు.

కవి రవికుమార్‌కు ఉగాది పురస్కారం



కొసూరి రవికుమార్

దాచేపల్లి : సాహిత్య రంగంలో విశిష్ట సేవలు అందించిన స్థానిక ఎస్టీ కాలనీ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొసూరి రవికుమార్ ప్రభుత్వ ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు పల్నాడు కలెక్టర్ లోతేటి శివశంకర్ నుంచి ఎంపిక పత్రం, ఆహ్వానం మంగళవారం రవికుమార్‌కు అందింది. గత కొన్నేళ్లుగా రవికుమార్ ఎన్నో కథలు, కవితలను రచించారు. తాను పనిచేస్తున్న పాఠశాలల్లో విద్యార్థులకు సాహిత్యం, కవిత్వంపై అవగాహన కల్పిస్తున్నారు. రవికుమార్ సేవలను గుర్తించిన ప్రభుత్వం ఉగాది పురస్కారానికి ఎంపిక చేసింది. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఉగాది వేడుకల్లో రవికుమార్‌కు ఈ పురస్కారం అందజేయనున్నారు.

శాసనసభను అగౌరవపరచడం సరికాదు



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్‌వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి, ఎస్సీ సెల్ నాయకులు

పిడుగురాళ్ల: శాసన సభను అగౌరవ పరిచేలా టీడీపీ ఎమ్మెల్యేలు ప్రవర్తించడం సరికాదని మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి అభిప్రాయపడ్డారు. పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ కొమ్ము ముక్కంటి మాట్లాడుతూ సంఖ్యాబలం తక్కువగా ఉన్నా.. టీడీపీ ఎమ్మెల్యేలు శాసన సభలో విర్రవీగారని, సంఖ్యబలం అధికంగా ఉన్నా.. వైఎస్సార్‌సీపీ సమన్వయంతో వ్యవహరించిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు కాలే మాణిక్యరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లగుండ్ల సంతోషరావు, పిల్లి ప్రేమానందం, కౌన్సిలర్లు కుక్కమూడి సుందర్రావు, పసుపులేటి ఆనంద్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు చల్లగుండ్ల స్వామి, మందా జాషువా, అనిల్, జోకబ్, కొమ్ము మరియదాసు, మాచర్ల వెంకటే, మీసాల రాంబాబు, మల్లవరపు డవిడ్, పసుపులేటి అనిల్, పసుపులేటి బాబురావు, అరుణ పాల్గొన్నారు.

అమృత్ సరోవర్ చెరువు పనుల పరిశీలన

విజయపురిసౌత్: మాచర్ల మండలంలోని చింతలతండా, సుబ్బారెడ్డి పాలెం, కొత్తూరు గ్రామాల్లో ఉపాధి హామీ పనులలో భాగంగా జరుగుతున్న అమృత్ సరోవర్ చెరువు పనులను ఎంపీడీఓ వి.కోటేశ్వరరావు మంగళవారం పరిశీలించారు. అనంతరం సిబ్బందికి సూచనలు చేశారు. ఏపీఓ నాగశ్రీనివాసరావు, జూనియర్ ఇంజినీర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి



కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న అపర్ణలక్ష్మి

విజయపురిసౌత్: గిరిజన మహిళల ఆర్థిక స్వావలంబనకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తున్నట్టు స్థానిక ఏపీఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ వైఎస్ఎస్ చౌదరి, ఏపీఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రంగాచార్యులు చెప్పారు. మంగళవారం స్థానిక సీతారామాలయంలో కేంద్ర టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండీక్రాఫ్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ వి.అపర్ణలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమంలో వారు ముఖ్యఅతిథులుగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బంజార గిరిజనుల బంజారా ఎంబ్రాయిడింగ్ హస్తకళలను ప్రోత్సహించటం అభినందనీయమన్నారు. చింతలతండా గిరిజన మహిళలకు 75, తాళ్ళపల్లి గిరిజన మహిళలకు 25 మొత్తంగా 100 కుట్టు మిషన్లు అందజేశారు. ప్రస్తుతం కుట్టు మిషన్లు రానివారికి వచ్చే ఏడాది అందిస్తామన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. హ్యాండీక్రాఫ్ట్ ప్రొడక్షన్ అధికారిణి ఎం.సువర్చల, చేనేత జౌళి అభివృద్ధి అధికారి శ్రీధర్‌బాబు, సీఈఓ ఐఎస్ రావు, హ్యాండీక్రాఫ్ట్ ప్రొడక్షన్ అండ్ కంట్రోల్ అడ్వైజర్ పీడీ సుధీర్‌కుమార్, గుంటూరు రీజినల్ డైరెక్టర్ రవికుమార్ పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో మేధాశక్తి

కారెంపూడి: పుస్తక పఠనం వల్ల విద్యార్థులలో మేధాశక్తి పెంపొందుతుందని, ప్రతి విద్యార్థి బాగా చదువుకుంటే మేధావిగా తయారవుతారని ఎన్ఆర్ఐ వీఏ అధ్యక్షుడు పందిరి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆయన ఎన్ఆర్ఐ వీఏ తరపున స్థానిక ఏపీటీడబ్ల్యూఆర్ బాలుర, బాలికల పాఠశాలల విద్యార్థులకు ఉపయుక్తమైన 1,582 పుస్తకాలను మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా జరిగిన రెండు పాఠశాలల విద్యార్థుల సంయుక్త సమావేశంలో శ్రీనివాసరావు మాట్లాడారు. ఎన్ఆర్ఐ వీఏ ప్రతినిధులు సీఏ ప్రసాద్, గుడివాడ వేణుగోపాలరావు, లక్ష్మీనారాయణ, బాలగురవయ్య పాల్గొన్నారు.